


# సింహాచలం పుణ్యక్షేత్రం పై కవితాసంకలనం



## సింహాచలం పుణ్యక్షేత్రం పై కవితాసంకలనం

సింహాచలక్షేత్రం యొక్క గిరిప్రదక్షిణ సందర్భంగా సింహాచలం పుణ్యక్షేత్రం పై కవితలు పంపమని మన "కలం స్నేహితులు" "శిష్టకరణసాహితీకళాకారులు" వాట్సాప్ గ్రూపుల్లో 4-6-2020 నాడు కోరడమైనది. దానికి స్పందించి ఇంతవరకు 17 మందికవులు తమ అమూల్యమైన కవితలను పంపించియున్నారు. మేము ముందే తెలియజేసినట్టు వాటిని పిడియఫ్ బుక్ (ఈ-బుక్ ) గా తయారుచేసి గ్రూపుల్లో పెట్టడం జరుగుచున్నది.

ఇంతవరకు పంపించినవారు..

1) బలివాడ సత్యారావు

2) డాక్టర్ డబ్బీరు గోవిందరావు

3) గౌరిప్రసాద్ కరకవలస

4)శేఖరమంత్రి ప్రభాకర్

5)ఎవిఎస్ పట్నాయక్

6) శ్రీనివాసరావు పోలు మహంతి

7) గంధ్రేటి తిరుపతిరావు

8) రాజేష్ కుమార్ బెహర

9)అరసాడ సూర్యనారాయణ రావు

10) ఢిల్లీ శంకర పట్నాయక్ పక్కి

11)బాసంగి లక్ష్మీకాంతమ్మ

12) అనంత ప్రసాద్

13)జే వీ చంద్రబాబు

14)జీయల్ యమ్ఆర్ పట్నాయక్

15)సదాశివుని లక్ష్మణరావు

16)కంఠిమహంతి పురుషోత్తం పాత్రో

17) పి ఆర్ యస్ యస్ యస్ మూర్తి

28-5-2020 నాడు విడుదలచేసిన మా మొదటి ప్రయత్నం "అమ్మకోసం-కవితాసంకలనం" పిడియఫ్ బుక్ ను ఆదరించినరీతిలో దీనినీ ఆదరిస్తారని ఆశిస్తున్నాము.

కరోనామహమ్మారిపై కవితలసంకలనానికి పిలుపునిచ్చినా ఎక్కువమంది పంపకపోవడంవలన ప్రస్తుతానికి దానిని విరమించుకుంటున్నాము.

డాక్టర్ డబ్బీరుగోవిందరావుగారు, శ్రీ బలివాడసత్యారావుగారు, శ్రీ కరకవలస గౌరీప్రసాద్ గారు మరియు శ్రీ బలివాడ హరిబాబుగార్లకు నా ప్రత్యేక కృతజ్ఞతలు.

సంపాదకులు

సదాశివుని లక్ష్మణరావు

వైజాగు 8-8-2020

# సింహాచలవాసా!సిరులిచ్చే శ్రీలక్ష్మివరాహనారసింహా

బలివాడ సత్యారావు

గాజువాక..7702146007..

సింహాచలవాసా!సిరులిచ్చే శ్రీలక్ష్మివరాహనారసింహా

దుష్టహిరణ్య కశిపుని సంహరించిన ఉగ్ర నరసింహా!

ప్రహ్లాదుని భక్తిపలుకులకు పరవశుడయ్యావు!

చందన అర్పనతో శాంతి స్వరూపుడువుఅయ్యావు!

ఏటేటా భక్తజనసముద్రచందనోత్సవంతో శాంతినివాసం ఏర్పరచావు!

నిను నమ్మే భక్తులకు కొంగుబంగారమై కాపాడుచున్నావు!

లోక కళ్యాణం కోసం  సింహాచలక్షేత్రంగా విరాజిల్లుచున్నావు!

కలియుగ జన బంధువులకు భక్తిమార్గం ధర్మమార్గం మోక్షమార్గమొసగవయా!

స్వామి నీవే శరణాగతి శ్రీమన్నారయణ..

***

# వరాహనర్సింహుడేసింహాద్రి యప్పన్న

డాక్టర్ డబ్బీరు గోవిందరావు

శ్రీకాకుళం 9440642182

వరాహనర్సింహుడేసింహాద్రి యప్పన్న

కొలువైన దేవరకోరికల్ దీర్చును

భక్త ప్రహ్లాదునిచేనిచ్ఛోటవెలసేను

ఉత్తరాంధ్రప్రజలచిత్తమును గెలిచెను

ఉగ్రరూపంబాపగంధాన్ని పూసుకొని

ఉత్కళాంధ్రభక్తకోటి సేగాంచెను

ఉక్కునగరమ్ముకుబాసటగనిలిచెను

ఏడాదికొకమాటు నిజరూపదర్శనం

భక్తమానవకోటి కపురూప ఘట్టము

కొరికొలిచేటోళ్ల కొంగు బంగారము

గజపతులపోషణలోపొందెవైభవం

***

# ఓ సింహచలేశ. ఓచందనాధీశా

గౌరిప్రసాద్ కరకవలస.

గాజువాక   94403 26093

ఉగ్ర నారసింహరూపమై హిరణ్యకశిపుని వధించగా..

భక్తి తో ప్రహ్లాదుని మొర ఆలకింప ఉగ్రరూపం శాంతించగా..

భక్తశ్రేష్ఠుడు ప్రహ్లాదునిచే ప్రతిష్టింపగా..

వరాహ నరసింహ స్వామి పై కొలువైనావిచట..

సింహాద్రి అప్పన్నగా పేరుగాంచిభక్తుల కోరికలను

ఈతి బాధలను తీరుస్తూ..కడతేరుస్తావట...

మహా..మహారాజులు నీ దర్శన భాగ్యంతో తరించగా..

భూరి విరాళాలు, అలంకరణాభరణాలు,మాన్యాలు,

నీ ఉత్సవ భోగాలుకై, భక్తితో సమర్పించగా...

విజయనగర గజపతి రాజులు ధర్మకర్తలు గా..

భక్తుల మనోభీష్టానికి తగ్గట్టు...దినదినాభి వృద్ధి గావింపగా...

ఆంధ్రా,ఒరిస్సాయే కాదు అన్నిరాష్ట్రాల భక్తులకు,

నిలువెత్తునిదర్శనంగా.. వేలాది భక్తులుతరలి రాగా..

నీ కొండపై,గంగ, గోదావరి,కూర్మ, ఆకాశ,మాధవ

నీటి  ధారలుతో ప్రవహింపచేయగా..

ప్రకృతి కమనీయ దృశ్యాలుతో అలరారుతూ..

భక్తుల మనస్సులో నీ దివ్య మంగళరూపం తో,,

భక్తి పారవశ్యంలో ముంచుతూ...

చందనోత్సవ దినమున నీ నిజరూప దర్శనమీయగా..

సమస్త జనులు కనులారా వీక్షించి పరవశించగా...

గిరిపౌర్ణమిదినమున పున్నమి చంద్రుని సాక్షిగా......

తండోప తండాలుగా భక్తజనబృందం నిను తలచుకుంటూ

భక్తితో గిరిప్రదక్షిణం చేయగా...

భక్తపరాయణుడుగా నీ కరుణా కటాక్షాలు మాకుండగా

ఎల్ల వేళల్లో నీ అండ దండల తోడుండగా...

మాకేటి భయం...నీ అభయమే మాకు శరణం....

ఓ సింహచలేశ.... ఓ చందనాధీశా....

నమో నమః  .పాహిమాం... పాహిమాం..నమో నమః

భక్తి తో స్వామివారి కి  సమర్పణ...

***

# వరాహ నారసింహుడు

**శేఖరమంత్రి ప్రభాకర్**

**వైజాగ్ 9885874474**

**భక్తమందారుడు భవరోగ వైద్యుడు సింహాచలేశుడు**
**వైకుంఠ వాసుడు, విబుధజన వందితుడు నారసింహుడు**

**భక్తుని బ్రోవ పరుగున వచ్చితివా సింహశైల నారాయణ**
**హిరణ్యకశిపుని సంహరించిన నరమృగ శరీరా నారాయణా**

**ప్రహ్లాదుని కోరికపై దేవుడువెలసెను సింహశైల వరహనారసింహునిగ**
**పిన తండ్రిని సంహరించిన వరాహ రూపం , తండ్రిని దునుమాడిన**

**నరసింహారూపం మిళితమై వెలసెను వరాహ నారసింహునిగ**
**భక్త ప్రహ్లాదు కరుణించగ ఆత్రమున పాదములు నేలనుదిగ ఊరికె**

**ప్రహ్లాద ప్రతిష్టిత నరసింహుడే కాలవశమున వల్మీకమున నుండె**
**పుణ్యవశమున పురూరవుని స్వప్నమందు సాక్షాత్కరించి తెలిపె ఉనికి**
**వల్మీకమునుండి స్వామిని ప్రతిష్టించి చందనలేపిత శాంతమూర్తిగ**

**నారసింహుని కీర్తించి పాడె పదకవితలు శ్రీకాంత కృష్ణమాచార్య స్వామి**
**దుష్ట తురుష్కరుల తరుమ రచించె కూర్మనాధుడు సింహాచల నారసింహశతకం**
**ఉగ్రరూప ప్రశమనం చందనలేపిత వరాహ లక్ష్మి నారసింహదర్శనం**

**యేడాది కొకమారు వైశాఖ శుద్ధ తదియ నాటి స్వామి నిజరూప దర్శనం**
**ఆషాడ శుద్ధ చతుర్దశి నాటి సింహాచల గిరిప్రదక్షిణ భక్తులకు పుణ్యప్రదం**
**ఆలయ శిల్పసంపదనందించిన అప్పన్న పేరు సార్ధకం సింహాద్రప్పన్నగ**
**క్షేత్రపాలకుడు భైరవస్వామి కొలువైన పుణ్యభూమి భైరవకోన**

ద్రవిడ వైష్ణవ వైఖానస సంప్రదాయ బద్ధంగా పూజలందుకొను స్వామి

పదునైదవ శతాబ్ది నందు స్వామికర్పించె కృష్ణదేవరాయలు ఆభరణాలు

విశాఖను కాచే కొండమీది నారసింహుడు ,బురుజుపేట కనకమహాలక్ష్మి

కీర్తించెదము సింహాచలేశుని సదా శ్రీనారసింహ మమదేహి కరావలంబమ్

***

# గొప్ప గిరిప్రదక్షణ పుణ్యంబొసగు

ఎవిఎస్ పట్నాయక్

వైజాగ్ 780592451

తప్పెటగుళ్లు శ్రీవరహానృసింహస్వామి

అప్పన్న యను శిల్పి నామము

ఒప్పగ ఈ దేవుని నామమయ్యె తెలియ

కప్పగ చందన పూత ఏడాది నిలుచు

అంశ పర్వత ఆకారము

సంశించక విహంగవీక్షణలో

సింహ రీతి కను గాన

సింహాచలం నామంబయ్యే

తప్పక వత్తురు ఒరిస్సా బెంగాలీలు

కప్పంస్తంభ కౌగిలి కోరికలు తీరు

అప్పన్న దీవెనలు మెండుగుండగ

గొప్ప గిరిప్రదక్షణ పుణ్యంబొసగు.

***

# సింహాచలం అప్పన్న ఆలయం

**శ్రీనివాసరావు పోలుమహంతి**

**విజయవాడ 7386154399**

**సింహాచలం అప్పన్న ఆలయం**

**వరాహ లక్ష్మీ నరసింహ ఆలయం**

**చందన రూపుడైన అప్పన్న**

**యేడాది కొకసారి నిజరూపుడగును**

**ప్రహ్లాదుని చేత ప్రతిష్టింపబడి**

**విశాఖ తీరాన అలరారే  ఆలయం**

**పదకొండవ శతాబ్దపు అపురూపం**

**ఉగ్ర రూప స్వామి శాంతి కొరకు**

**చందనం పూసేరు ప్రతినిత్యంబిచట**

**నిజ రూప దర్శనం జన్మ జన్మల పుణ్యం**

**ఆ రోజు స్వామి దర్శనం దివ్య అనుభూతుల సంభవం**

**చాళుక్య రీతి శిల్ప కళా రమణీయ**

**దృశ్యాల అలరారు తుండెనూ**

**శ్రీ కృష్ణ దేవ రాయలు సైతము**

**దర్శించి తరించేనిచట**

**స్వామి పేరే ఇచట వినిపించే**

**పుర జనుల పేర**

**విశాఖ తీరాన మణిపూస, ఈ గుడి**

**భక్తి తో వచ్చేరు ఒరిస్సా జనులు**

**దర్శించి తరించి జనులు**

**విచ్చేసి కోరికలు తీర్చు కుంటారు**

**మొక్కుల ను తీర్చుకొని**

సంత సించె దరిచట

పూసపాటి వారు ధర్మ కర్తలు ఇచట

సింహాద్రి అప్పన్న కరుణ కలిగితిరి.

అప్పన్న దర్శనం సకల సంపదల

సంతోషాల కు నిలయం

*******

## సింహాచల మహా క్షేత్రం

గండ్రేటి తిరుపతిరావు

విజయవాడ 9701373708

చాళుక్య శిల్ప వైభవం

సింహాచల మహా క్షేత్రం

శ్రీ వరాహనృసింహ స్వామిపుణ్యక్షేత్రం

భక్తాగ్రస శ్రీ ప్రహ్లాద విరచితం

11వ శతాబ్దపు జనుల పుణ్యఫలం

ఆకాశ, గంగ,గోదావరి,కూర్మ,మాధవదారల

ధర్శనభాగ్యం హనుమత్ సమక్షం మహాధ్భుతం.

వైశాఖశుద్ధ తదియ నీదు బ్రహ్మోత్సవం

ఆనందగంధోత్సవం,చందనోత్సవం స్వామిదివ్యోత్సవంచందనోత్సవం

స్వామిదివ్యోరథోత్సవం వసంతో చైత్రఋుతు సమాహారం

ఆనంద జనావాహినీ సంద్రాన

పరమానంద భరితం

చందన స్వామి శోభకు అభినంధనం.

***

# వరాలనిచ్చు దేముడు

రాజేష్ కుమార్ బెహర

కోటబొమ్మాళి 9963231039

వరాహ నారసింహుడు..

వరాలనిచ్చు దేముడు ...

విశాఖ తీర వాసుడు...

విభిన్న భక్త ఆరాద్యుడు...

సింహగిరిన నెలవు...

చందనంపు కొలువు..

సంపెంగల పొదవు...

సిరులన్నిటి కొలువు....

ప్రహ్లాదుని రక్షించుటకొరకు...

విష్ణువు తరలివచ్చేనట..

భక్తుల కోర్కెలీడేర్చుటకు..

భగవంతుడు నిలిచెనట....

దేవరాయలు కొలిచెనట..

పతకములే ఇచ్చెనట...

వరాహ నరసింహుడట...

ద్వయావతార రూపుడట...

కరుణించి మమ్ము కాచునట..

కరమెత్తి మొక్కితే చాలునట..

***

# "సింహాద్రి అప్పన్న "

అరసాడ సూర్యనారాయణ రావు,

ఆరిపాక, వైజాగ్ 9885118272

శ్రీ మహాగణాధిపతయే నమః

శ్రీ గురుభ్యో నమః.

అప్పన్న  అనగానే గుర్తుకు వచ్చేది "సింహాద్రి అప్పన్న ",

ఆలవాలము ప్రకృతి రమణీయత కు ఈ ఆలయం,

ఇలలో ఈ క్షేత్రదర్శనం సకల పాపహరం,

ఈప్రాంతవాసులకు సింహాచలక్షేత్రం కొంగుబంగారం,

ఉత్తరాన వున్న విశాఖ నగరానికి ఇరువది కిలోమీటర్లు  దూరంలో,

ఊరిలో ఎక్కువ మంది ఉంటారు నీ చల్లని నామం తోనే ఈ ప్రాంతంలో,

ఎక్కగలిగితే మెట్లమార్గమున్నది నిను చేరుకోడానికి,

ఏడాదికి ఒకసారే నీ నిజరూప సందర్శన భాగ్యం భక్తులకు,

ఒరిస్సా ప్రాంత వాసులకు ఈ స్వామి కోర్కెలు తీర్చే కల్పవృక్షం,

ప్రహ్లాదుని కావ అవతరించి కొలువైవున్నాడు ఇచట ఈ స్వామి,

ఇచటి శిల్పకళా వైభవం చాళుక్యుల కాలానికి ప్రతీక,

ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయలు దర్శించి, ఇచ్చే కొన్ని  గ్రామాల్ని దేవమాన్యాలుగా,

అనునిత్యం నిను దర్శించుకొంటారు భక్తులు వేలకొలది,

సర్వకోర్కెలు తీర్చే చల్లని సింహాద్రి అప్పన్న  సన్నిధి.

***

## సింహాచలేశా.. జైజగదీశా

ఢిల్లీ   శంకర పట్నాయక్ పక్కి

7470415958

నరుడివో... కేసరివో..

నర కేసరి.... సమ్మేళనుడివో...

ప్రహ్లాదుని ఉద్ధరింప  ఏ తెంచినావో...

సింహాచలేశా.. జైజగదీశా....

ప్రహ్లాద ప్రతిష్టిత

పురూరవ నిర్మిత

ఈ అచలం  సింహాచలం...

దర్శించి మనమందరం

తరించగలం....

పనస తోటల సువాసనలు

జీడి పళ్ల సోయగాలు

మెలికల కొండదారులు

భక్తికి ఆరంభ సోపానాలు....

ఎత్తైన గోపురం

నలుదిక్కుల ప్రాకారం

గర్భగుడిలో  దేవుని ఆకారం.....

ముక్తికి  చుడుతుంది

శ్రీకారం.....

గంధ వలుపు ఉత్సవం

అందరికీ బహు ప్రీతికరం....

పౌర్ణమి గిరి ప్రదక్షిణం

నిలుస్తుంది మదిలో అనుక్షణం....

కప్పస్తంభ ఆలింగనం

కోరికలు తీర్చే భావ రాగ ఉపకరణం

అయ్యవార్ల ఆశీసులు అందుకునే తరుణం

మన మనసు భక్తితో పెంచుతుంది త్వరణం...

సింహాచలేశా జగదీశా

నిను దర్శింప కృప కల్పవే అనిముషా....

***

## జై వరాహ లక్ష్మీనరసింహ


బాసంగి లక్ష్మీకాంతమ్మ

గాజువాక 9032488203


ప్రహ్లాదుని రక్షింపగా వచ్చిన మహా విష్ణువు మరో అవతారం

ఉత్తరాంధ్ర ప్రజలకు దక్కిన ఓ వరం

అడిగిందడే తడవుగా భక్తులకు అభయమివ్వడం అప్పన్న నైజం

తమ కోరికల వేటలో కప్పస్తంభం ఆలింగనం....గిరి ప్రదిక్షణం

చేస్తూ మొక్కులు తీర్చుకున్న భక్తుల వైనం

అంగరంగ వైభోగం...అప్పన్న చందనోత్సవం.

ప్రధమం భైరవకోనలో క్షేత్ర పాలకుడిగా భైరవ స్వామి ఆలయ దర్శనం

ప్రకృతి రమణీయతకు ....సంపెంగల సువాసనల కు నిలయం

చాళుక్యుల కళా వైభవానికి చిహ్నం... ఆలయ ప్రాకారం

కాపాడుకోవడం మనందరి కర్తవ్యం.

జై వరాహ లక్ష్మీనరసింహ

***

# సింహాచలం

**అనంత ప్రసాద్**

**హైదరాబాద్ 99634 36716**

**భూదేవి శ్రీదేవి సమేత వరాహ నరసింహ క్షేత్రం.**

**స్వామి! హిరణ్యాక్షుని వధించి**

**భూదేవి ను  వరాహ అవతారం తో రక్షించావు.**

**హిరణ్య కశిపు ని వధించి**

**నారసింహ అవతారంతో**

**దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేశావు.**

**ఓ స్వామీ! కలియుగంలో**

**భూదేవి ను; శిష్టులను –**

**దుష్టులనుండి రక్షించుటకు**

**వరాహ నరసింహ స్వామి  గా**

**సింహాచల క్షేత్రం పై వెలిశావు.**

**నీ చల్లని చూపులతో మమ్ములను**

**మాయదారి మనుషులు నుండి,**

**మహమ్మారి వైరస్ ల నుండి**

**కాపాడు తండ్రీ!**

***

## పాహిమాం..పాహిమాం..సింహాద్రి అప్పన్న

జె.వి.చంద్రబాబు.

హైదరాబాద్  80748 00939

**సింహ మే కొండ ఆయే..**

**సింహచలాధీశుడు కొలువై...దేవేరి సమేతుడై...**

**భక్త ప్రహ్లాదుడు పిలవగా..**

**మహావిష్ణువు ఆవతరించే..**

**స్థంభము నందున నాలుగవ అవతారంగా ..**

**భక్తాగ్రేసార ప్రహ్లాద నీకు మొక్కేదా...**

**పాహిమాం..పాహిమాం..సింహాద్రి అప్పన్న...**

**ఆకాశవాణి తెలపగా .**

**పురూరవుడే కనుగొనగా..**

**చందనం అర్పించే .**

**వైశాఖ శుద్ధ తదియ..**

**త్రిభంగముద్ర నర..సింహ. నిజరుప దర్శనం..**

**తదుపరి చందన పూరిత లింగాకృతి దర్శనం..**

**పాహిమాం..పాహిమాం..సింహాద్రి అప్పన్న...**

**పడమర దిక్కు సింహద్వారం...**

**సింహాచల విజయ రహస్యం..**

**ఆడేరు  జలకాలు నీ చతుర్ద జలాశయాలు లో..**

**ఎదురుగా కప్ప స్తంభం సంతాన గోపాలం**

**భక్తుల నమ్మకం**

**చెల్లించేరు కప్పం..**

పాహిమాం..పాహిమాం..సింహాద్రి అప్పన్న...

ఆషాఢ శుద్ధ .

గిరిప్రదీక్షణ...పౌర్ణమి నాటి..స్వామి దర్శనమే..

కనుల పండుగగా సింహాద్రి అప్పన్న దర్శనమే

జన్మ ధన్యం....తరియించే జన్మము..

సార్ధకమాయే జన్మము..

పాహిమాం..పాహిమాం..సింహాద్రి అప్పన్న

***

# వరాహవతారా..నరసింహమూరితి

జీయల్ యమ్ఆర్ పట్నాయక్

విశాఖ.   సెల్.8985099541.

శ్రీసింహాచలేశుని పాద సన్నిధికి

వరాహవతారా..నరసింహమూరితి.......వందనం..శతవందనం

ఏమి వ్రాయుదు ...ఎటుల వ్రాయుదు... సంహాచలేశుని మహిమనూ...

అవతారమూరితి   ఆది విష్ణువు....అవతరించిన క్షేత్రమూ....

భక్తుడూ ప్రహ్లాద తనయుని కవగా అరుదెంచెనూ...

విష్ణు ద్వేషీ ప్రహ్లాద జనకుని మట్టుబెట్టగ వచ్చెనూ..

హిరణ్యకశిపుని ఆగడములను  అంతమొందించెనూ....

దుష్టశిక్షణ   శిష్టరక్షణ  యుగము యుగముల ధర్మమూ...

ప్రహ్లాద చరితమె పావనమ్మని నారసింహుడె పలికెను....

వరాహవతారా..నరసింహమూరితి.......వందనం..శతవందనం

***

# <u>కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!</u>

సదాశివుని లక్ష్మణరావు

వైజాగు 9247783307

శ్రీ విష్ణావతారాలన్నింట గొప్పదే నీదంట

భక్తప్రహ్లాదుడే నిను ప్రతిష్టించాడంట..

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

వరాహావతారం మరి నరసింహావతారంగ వెలసినావంట

సింహాచలంలోనీవు మా కోర్కెలు దీర్చగా..

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

ఉత్కళులకు మరి ఉత్తరాంధ్రులకు ఆరాధ్యదైవమే నీవంట

ఉత్తి అమాయకులు వారు సల్లంగ దయచూడుమయా..

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

అప్పన్న, అప్పారావు, అప్పలనరసింహమంటూ

నరసింహప్పడు, సింహాచలమని మాసంతుకి నీ పేరే పెట్టేమయ్యా..

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

పనస మరి అనాసపనస పండ్లవాసనలతో సంపెంగపూదావితో

అలరారేవనాలమధ్య దేవేరితోకొలువైన స్వామీ..

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

ఉగ్రనరసింహుడైన నీకుచందనతాపడంచేసి

గిరిప్రదక్షిణతో వెయ్యిమెట్లెక్కి నీదరికి వచ్చేము...

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

కష్పమ్ స్తంభాన్ని ఆలింగనంచేసి శిష్టకరణాల ఓబీసీ కోరేము.

వారు డబ్బయి యేళ్ళుగా కోల్పోయిన ప్రాభవాన్నితిరిగి ప్రసాదించుమయ్యా...

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

హిరణ్యకశిపుని  వధించిన రీతిన

కరోనా రాక్షసిని తుదముట్టించి ప్రపంచమానవాళిని కాపాడుమాతండ్రి...

కరుణించి మమ్మేలు సింహాచలాధీశా!

***

## సింహాద్రి అప్పన్న పాట

**కంఠిమహంతి పురుషోత్తం పాత్రో**

**మధురవాడ   8142229944**

చేరువనే ఉన్నాడు సింహాచలేశుడు

కోరినన్ని వరములిచ్చు వరహావతారుడు

ఎన్ని పుణ్యక్షేత్రాలు తిరిగినా

ఎన్ని పుణ్యకార్యాలు చేసినా

నరసింహుని అవతారము వీక్షించనినాడు

మోక్షమన్నదే లేదు ఏనాడు

మెట్లు ఎక్కి చేరితే స్వామిసన్నిధి

ఇక్కట్లుతొలగి దొరకు నీకు గొప్ప పెన్నిధి

సింహాద్రి అప్పన్న చేదుకోస్వామి

అని చింతలేని మనసుతో వేడుకోవేమి

***

# సింహగిరిపై అప్పన్న

పి ఆర్ యస్ యస్ యస్ మూర్తి

హైదరాబాద్   95058 13468

తూర్పు కనుమల్లో పుట్టిన వెలుగు
సముద్ర మట్టానికి ఎత్తులో నున్న
సింహగిరిపై అప్పన్న కొలువు
తిరుపతి వెంకన్నకు సిరిలో సాటి నీవు
చంద్రవంశానికి చెందిన పురూరవుడు
కోస్తా తీరానికి రక్షణ కవచం నీవు

వైశాఖ శుద్ధ తదియ నాటికి నిజరూప దర్శనం
అలసి సొలసిన భక్తుల బతు కులల్లో
నీ చందనపు చల్లదనం
భక్తుల మీద దయ దలుచు
కరోనా మహమ్మారిపై  ప్రకృతి విలయాల పై నీ ప్రతాపం చూపు
మా కొత్త బతుకులు గర్భగుడికి ద్వారాలు
సాక్షిగా తిలకించి మమ్ము తరింప జేయు
***